REGD. No. HNL 18 ESTD: 1930 24-8-1990 శుక్రవారం రు. 1.50 పై

జమీన్ రైతు

సంపుటి: 61 సంచిక 84 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు • • మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు: నెల్లూరు డోలేంద్రప్రసాద్

తాడోపేడో తేల్చడానికి చెన్నా నిర్ణయం!

అధిష్టానవర్గంతో అమీతుమీ తేల్చుకో వాలనే నిర్ణయానికి వచ్చారు ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి. అమెరికా నుంచి తిరిగివచ్చిన నాటినుంచి తనను ఇరకాటంలో పెట్టి ఆడిస్తున్న కేంద్ర నాయకత్వం వైఖరితో విసిగిపోయిన ఆయన ఈ విషయమై తాడో పేడో తేల్చుకోకుండ వదిలితే కొనసాగి ప్రయోజనం లేదన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది.

అమెరికా నుండి వచ్చినప్పటి నుంచి చెన్నారెడ్డిగారు రాజీవ్‌గాంధీ ఇంటర్వ్యూ కోసం ప్రయత్నిస్తున్నారు. ఎప్పటికప్పుడు ఏదో ఒక సాకుతో అది నిరాకరింపబడుతూనే వుంది. ఇప్పటి వరకూ [illegible] తెల్పే మినహా [illegible] ఢిల్లీ వెళ్ళారు. అప్పుడు రాజీవ్‌గాంధీని కలిసినా రాష్ట్ర వ్యవహారాలు చర్చించే సావకాశం దొరకలేదు. అయితే 28 తేదివచ్చి తనను కలవమని మాత్రం చెప్పాడట మాజీ ప్రధాని.

పి.సి.సి. పునర్నియామకం, మంత్రివర్గంలో మార్పుల విషయమై తనమాటం నెగ్గించుకోవడానికి ఇది చివరి అవకాశంగా భావిస్తున్నారు చెన్నారెడ్డి. నెలన్నర నుంచి వాయిదాపడుతూవస్తున్న ఈ రెండు సమస్యలను ఈ నెలాఖరులోగా పరిష్కరించుకోవాలని ఆయనతలంపు. అది జరగకుంటే ప్రభుత్వ నిర్వహణలో ఆయనకు విలువ వుండదు. అసమ్మతివాదుల ఎదుట చులకనై పోయే ప్రమాదం వుంది.

ముగ్గురు మంత్రుల తొలగింపు, పిసిసి అధ్యక్షుడిగా తనకనుకూలమైనవ్యక్తి నియామకం జరిపించుకోవాలని ఆయన పట్టుదల. ఈ రెండు విషయాలలో ఢిల్లీ నాయకుల రాజీప్రతిపాదన లన్నింటినీ చెన్నారెడ్డి తిరస్కరించారు.

ఇంకొకప్రక్క ఢిల్లీ నాయకులకు, చెన్నారెడ్డిగారికి మధ్య దూరం పెరిగిపోతున్నది. ఇటీవల తనను కలిసిన కాంగ్రెస్ నాయకుడు సుభాస్‌చంద్రబోస్ దగ్గర చెన్నారెడ్డి ఢిల్లీ నాయకులకు వ్యతిరేకంగా మాట్లాడారట. రాజేష్ పైలట్, జాలింను తూలనాడటంతోపాటు, వారిసంగతితేల్చేస్తానని హెచ్చరించారట. ఈ వార్తలు క్షణాలలో ఢిల్లీకి చేరిపోయాయి. హెచ్.కె.ఎల్. భగత్‌కు పెద్దమొత్తంలో డబ్బుఇచ్చారన్న వదంతులూ రాజీవ్ చెవినపడ్డాయట. అసమ్మతి నాయకులతోపాటు కేంద్ర పరిశీలకురాలు కుముద్‌బెన్‌జోషి కూడా భగత్‌పై రాజీవ్‌కు ఫిర్యాదుచేసినట్లుంది.

ఈ పరిస్థితులలో చెన్నారెడ్డిగారు తన అభీష్టానుసారంగా మంత్రివర్గ విస్తరణ చేయడానికి అధిష్టాన వర్గాన్ని ఒప్పించగలరా అన్నది సందేహం.

అది సాధ్యంకాకపోతే ముఖ్యమంత్రి ఏమిచేస్తారు? ఢిల్లీ మాట పెడచెవినపెట్టి తనకు తలనొప్పి కల్గిస్తున్న మంత్రులను పీకిపారేస్తారా? లేక అసమ్మతివాదులతో సర్దుబాటు చేసుకొంటారా? లేక ఢిల్లీపై తిరుగుబాటు ప్రకటిస్తారా? అందుకు కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల తోడ్పాటు తీసుకొనే ప్రయత్నం ఏదైనావుందా? లేక తొలగించి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి సుధాకరరావులకు ఉద్వాసనచెప్పేందుకోసం ఢిల్లీ నాయకుల ప్రతిపాదనప్రకారం కోట్ల విజయభాస్కరరెడ్డి, పి. జనార్దనరెడ్డి [illegible] చేస్తారా? ఏనిర్ణయమైనా 28తేదిన తర్వాతనే! ఆగస్టునెల రాష్ట్రరాజకీయాలలో ఎప్పుడూ సంచలనాత్మక సంఘటనలకు కారణభూతమౌతుంటుంది; ఈ ఆగస్టునెలలో ఏమి జరుగనున్నదో వేచిచూడాలి. ★

మా హైదరాబాదు
ప్రత్యేక విలేఖరి



14 తేది నెల్లూరు వరి పరిశోధనా స్థానం భవన సముదాయ ప్రారంభోత్సవ ఫలకంముందు—వ్యవసాయ మంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి, కలెక్టరు కావ్యం రాజా, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ డాక్టర్ అలపాటి అప్పారావు (కుడివైపు) ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రికి పుష్పహారంతో స్వాగతిస్తున్న పరిశోధనాస్థానం అధిపతి డాక్టర్ పి. రామరెడ్డి.

పట్టపగలు చోరీలు
నడివీధుల్లో కత్తిపోట్లు
నేషనల్ హైవేపైనే దోపిడీలు...

ఏమిటీ అరాజకం?

నెల్లూరుజిల్లాను దొంగలకు, దోపిడీదార్లకు అప్పచెప్పి నిశ్చింతగా, నిస్సిగ్గుగా నిద్రపోతున్నది పోలీసు శాఖ. శాంతిభద్రతల పరిరక్షణ, పౌరులకు రక్షణ కల్పించడం తమబాధ్యత కాదన్న ధోరణితో, డామెండుకు డొక్క పట్టిన వేసుకున్నట్లుకూడా మర్చిపోయి మత్తులో జోగుతున్నది పోలీసుశాఖ.

పోలీసు స్టేషన్లు ఎందుకున్నాయో తెలియడంలేదు; పోలీసు అధికారులు వున్నారో లేదో తెలియడంలేదు. వారికి వేలకువేలు జీతాలు ఎందుకు ఇస్తున్నారో తెలియడంలేదు. రోడ్డుమీదపోయే సైకిళ్లను రిక్షాలను దబాయించడం తప్ప; మరుగు దొడ్లలో, మూత్రశాలలో రిబ్బను కత్తిరించడానికి దిగబడే మంత్రులకు ప్రొటెక్షన్ ఇవ్వడానికి తప్ప; దొంగతనం జరిగిందయ్యా బాబూ అని స్టేషన్‌కు రిపోర్టు ఇవ్వడానికి వెళ్ళిన అమాయకులనుపీడించుకొని తినడానికి తప్ప; వాడి జక్కజాలి దొరికిన దొంగనుండి స్వాధీనం చేసుకున్న సొత్తులో వాటాలు పంచుకోవడానికి తప్ప మరెందుకూ కొరగాని దండగమారి శాఖయిపోయింది నెల్లూరు పోలీసు.

నెల్లూరు టౌన్ సంగతే తీసుకోండి!

దొంగతనం జరగని రాత్రిలేదు; ప్రాంతం లేదు. పబ్లిక్‌గా ఇళ్ళలోకి దూరండి, కత్తులు చూపించి బెదిరించి మొత్తం దోచుకొని పోతున్నారు. జరిగిన దొంగతనాలలో పోలీసుకు రిపోర్టయ్యేవి వదికారం కూడా వుండవు. వాళ్ళదగ్గరకిపోయి, విసుర్లు, కసుర్లు భరించి, మామూళ్ళ రూపంలో మరింత సమర్పించుకునేకంటే, పోయినంత వరకు పోయిందిలెమ్మని సరిపెట్టుకుంటున్నారు. అంత గొప్ప విశ్వాసాన్ని ప్రజలలో కల్పించగల్గుతున్నారు మన ఖాకీ దొరలు.

పదిహేను రోజులక్రితం జమీన్ రైతు ఆఫీసుప్రక్కన, ఒక ఇంట్లో రాత్రి 8 గంటల సమయంలో పెద్ద దోపిడీ జరిగింది. ఆదవాళ్ళు టి.వి. చూస్తున్నారట; ఏదెనిమిమంది రోడ్లో నడిచిపోతున్నట్లే వుండి, హఠాత్తుగా ఆ ఇంట్లోదూరి, తలుపులు లోపల గడియపెట్టి, సర్వం దోచుకొనిపోయారు. ఆ ఇంటియజమాని పోలీసు రిపోర్టు చేయలేదు.

నాలుగైదురోజులక్రితం మద్రాసు నుంచి రైలు దిగి వస్తుండిన ఒక యువతిని సుందరదీలక్స్ సినిమాహాలుదగ్గర ఇద్దరు దుండగులు అడ్డగించి, కత్తితో మెడపైనపొడిచి, మెడలోవుండిన గొలుసు, చేతిలోని డబ్బు పెట్టె లాక్కొని పోయారట. అప్పటికి సెకండ్ షో సినిమాకూడా వదలలేదు. జనం తిరుగుతూనేవున్నారు.

—తరువాత 8 వ పేజీలో

జిల్లాలో పోలీసు
శాఖ నిర్వీర్యమై
పోతున్నది!

ప్రభుత్వ ఉద్యోగులకు నుఖభావాయిదా పద్ధతిపై లభించును

జిల్లావార్తలు * *

కావలిపల్లో ఇళ్ళుకట్టారు. ఇళ్లలో సీళ్లు పారుతున్నాయి!

[illegible]



నెల్లూరు సెంట్రల్ స్కూలు, 15 వతేది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురవీధులలో పిల్లలతో నిర్వహించిన కొత్తరకం మార్చ్ ఫాస్ట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జె.కె. రెడ్డి; ప్రక్కన స్కూలు కరస్పాండెంట్ కె.ఎస్. రావు

వచ్చి పడుతున్నాయని శ్రీ రావి పెంచలయ్య వ్రాస్తున్నారు.

[illegible]

కావలి లయన్స్

[illegible]

పాత బంగారుపాళెంకు కొత్త ఆర్. టి. సి. బస్సు

[illegible]

కలిచేడు అగ్నిప్రమాదం

[illegible]

గూడూరులో సత్యసాయి మందిర నిర్మాణం

[illegible]

—కొరవ 8 వ పేజీలో

పినాకినీ తీరం

యానాదిరెడ్డికి కోపం వచ్చింది!

[illegible]

—కొరవ 8 వ పేజీలో

వివేకాకు జ్ఞానోదయం!

[illegible]

రాజకీయం వదలి సేవాసమితి నడుపుతాడట!

1988 లో చేసిన చిన్న పొరపాటు [illegible] తెలుగుదేశంపార్టీలో [illegible]

[illegible]

—కొరవ 8 వ పేజీలో

జమీన్‌రైతు

ఎక్కడా రక్షణలేదు!

దేశంలో ఎక్కడా ఎవరికీ ఏవిధమైన రక్షణా లేకుండా పోయింది. ప్రజల ధన మాన ప్రాణాలకు, అందునా స్త్రీల మానాలకు రక్షణే లేకుండాపోతే ఇక దేశరక్షణ, భద్రత సాధ్యమా అనే సందేహం కలుగుతుంది. దీనికి దానికి సంబంధంలేదు. నిజమే. చిన్న చిన్న విషయాల్లోనే విఫలమైతే, పెద్దపెద్ద సవాళ్ళను ఎదుర్కొ-గలదనే నమ్మకం ఎట్లాకలుగుతుంది?

17 తేది మధ్యాహ్నం 12.30 గంటలకు బొంబాయి బయలుదేరిన దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో తిరుపతి శ్రీ వెంకటేశ్వరుని దర్శనానికి బోగీలు ఎక్కిన ముగ్గురు విద్యార్థినులైన కేరళ యువతులను, వారిపైన కన్నువేసివుండి వారితోటే ఎక్కిన ఎనిమిదిమంది కీచకులు రైలు ఆరక్కోణం చేరేలోగా, ఒకటిన్నరగంటల వ్యవధిలో, తోటి ప్రయాణీకుల కళ్లముందే రాక్షసరతి జరిపి, దొరల్లా దిగిపోయిన దురంతం విన్నప్పుడు మనసువిలవిలలాడడమేకాదు, అవమానభారంతో తల వంచుకోవలసివస్తున్నది. ఇక తన ఇంటిలో కూడా స్త్రీకి మాత్రం రక్షణ ఏముంది అని భయవిహ్వలురు కావలసివస్తున్నది.

ఆ విద్యార్థినుల మానభంగం జరిగిన రైలుపెట్టెలో ఇతర ప్రయాణీకులూ వున్నారు. వారితోటి వచ్చిన ముగ్గురు యువకులూ వున్నారు తమ కండ్లముందే ఇంత దారుణం జరిగిపోతుంటే నిరోధించడానికేకాదు, నోరెత్తి అరవడానికి, కదలు గొలుసులాగి రైలును ఆపడానికి సాహసించలేకపోయారంటే, రౌడీలంటే రాజ్యం అయిపోయిందా అని అనుకోవలసివస్తున్నది. మాట్లాడితే చంపేస్తారేమో ననే భయంతో పరుగుతీస్తున్న రైలులో తక్కిన ప్రయాణీకులు నిస్సహాయులుగా చూస్తూవూరుకున్నా, ఆరక్కోణంలో ఆగినప్పుడు ఎందుకు కేకలు పెట్టలేకపోయారు? దిగిన రౌడీలు మళ్ళీ పెట్టెలోకి ఎక్కి ఏమైనాచేస్తారనిభయపడ్డారా? రేణిగుంటలో రిపోర్టుచేయడానికి ఎందుకు ప్రయత్నించకూడదు? ఎక్కడ ఏమిచేసినా ఏమిప్రమాదమోననే భీతే కాకుండా, అవసరమైతే పోలిస్‌కూడా తమ రక్షణకురాదని మనసులో నాటుకపోయిన అభిప్రాయమే ఇటువంటిసమయాల్లో ప్రజలనిర్లిప్తతకు కారణమా? ఈ దురంతానికి సంబంధించి కూడా కడపకు చెందిన ఆ తెలుగుదేశం యువకుడు తనకేందుకులే అని వూరకుండిపోయివుంటే, పత్రికలు ఆ విషయాన్ని రచ్చచేయకుండావుంటే, ఆ అమానుష సంఘటన వెలుగులోకి వచ్చివుండేదేకాదు.

మానభంగాలకు గురియైన ఆ కేరళ యువతులు అభిమానవతులు కాబట్టి, తమ పరువును ఇంకా పోగొట్టుకోవడం ఇష్టంలేక పోలిస్ రిపోర్టుకూడా చేయలేదు. కాని వారికి జరిగిన అన్యాయం తమకు జరిగినట్లుగా భావించి విద్యార్థినులంతా కదిలారు; క్లాసుల బహిష్కరణలు, నిరసనప్రదర్శనలు, రైళ్ళరాకపోకలనిరోధం జరుగుతున్నాయి. మనరాష్ట్రంలో ప్రారంభమైన ఈ నిరసనజ్వాల దేశవ్యాప్తం కావచ్చు; కావాలికూడా! పత్రికల వార్తల ఆధారంగా ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తమిళనాడు పోలిస్ కదలింది; ఈ విషయంలో కేరళముఖ్యమంత్రి నయనార్ తమిళనాడు ముఖ్యమంత్రికి లేఖవ్రాశాడు; పార్లమెంటులో చర్చకువచ్చింది; ఇక శాసనసభల్లోకూడా రభస కావొచ్చుండి. ఈ ఆందోళనలు ఎన్నిజరిగినా తమిళనాడు పోలిస్ ఆ దుండగులను పట్టుకొని శిక్షింపజేయకుంటే దండగేఅవుతాయి. నేరపరిశోధనలో, నేరస్తులను పట్టుకోవడంలో, నేరాన్ని రుజువుచేసే సాక్ష్యాధారాలను సేకరించడంలో మద్రాసు పోలిస్‌కు మంచిపేరుంది. గతంలో ఇంకా క్లిష్టమైన విషయాల్లోకూడా మద్రాసు పోలిస్ తన సమర్థతను రుజువు చేసుకున్నది. ఈ దురాగతానికిసంబంధించికూడా ఆ పోలిస్ తన పేరును నిలబెట్టుకోగలదని ఆశించవచ్చు. కాని రైల్వే పోలిస్ దీనిని నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అసలు ఈ అత్యాచారం రైల్వేశాఖకే తీరనిమచ్చ. స్త్రీలు రైలులో ఎక్కాలంటే భయం కొల్పే సంఘటన ఇది. దోషులను పట్టుకోవడంలో రైల్వే పోలిస్‌కూడా పూర్తిగా నిమగ్నమై సహకరించి నేరాన్ని వెలికితీసి ఇటువంటి రాక్షసకృత్యాలు జరిపే రౌడీలకు అస్తుల్లో జ్వరంకాసేట్లు చేయకుంటే రైల్వేలకు విలువవుండదు, రైల్వేపోలిస్‌కు పరువుండదు. తమిళనాడుపోలిస్-రైల్వే పోలిస్‌లకు ఆంధ్ర పోలిస్ తన సహకారాన్ని పూర్తిగా అందించవలసివుంది.

పగలు రైలుప్రయాణం స్త్రీల మానాలకు ప్రమాదకరమైతే, వాహనాలలో రోడ్డుప్రయాణంచేయాలన్నదోపిళ్ళకు వెలపైపోయింది ఈపరిస్థితి అరాజకాన్ని సూచిస్తుందికాని, ప్రభుత్వం వునికిని నిరూపించదు!

జమీన్‌రైతు

30-8-1940

16 పేజీలు అణా

నెల్లూరు ముచ్చట్లు

దొంగతనమా? దొరతనమా?

నెల్లూరు పెన్నానది రైల్వే బ్రిడ్జి మీద, ఏటేటా సీదువచ్చినప్పుడు మనిషికి 14. 0-1-0 లు వసూలుచేసే పండలకొండి ఆనాన్ని వదులున్నారు. ఇది వర్తియాత్రీకులకు తాత్కాలిక లాభమైనా చాలా అపాయకరమైనది దీన్ని మేమే గాదు. ఎవ్వరూ చూచి సహించరు.

ఇది రైల్వే పై అధికారులకు తెలిసి జరిగేదో? కాదో? మాకు తెలియదు.

పోలీసువారైనా ఈకరహా నిత్యవచ్చి వచ్చేను యిలాంటి అపాయకర ప్రయాణాన్ని అరికడతారని మా ఆశయం.

ఆందోళనచేసి ఏటేటా నీరువచ్చినప్పుడు వెంటనే బోటుల ద్వారా ప్రయాణం చేసే ఏర్పాటుచేయడం చాలా అవసరం

ఒక సంశయం

వర్తకులు నౌకరు ఈ సర్టిఫికెట్ల నిమిత్తం వెళ్ళితే వర్తకసంఘంవారు ఏం...

50 ఏళ్ల క్రితం ఈ వారం

ఒ లకు గాని, వారి ఆఫీసు గుమాస్తాలకు కాని కట్నాలు చెల్లించవలసిన అవసరం వుందా? అని ఒక సంశయగ్రస్తుడు అడుగుతున్నాడు? ఈబాపతు వర్తకులు ఎంతం క్రిందకు వస్తవని మా అభిప్రాయం. ఈబాండదేశోత్కంలో సన్నా వుంటే ఈ ప్రశ్నకుదు బైట పెడితే వర్తకులకు ఉపకారం చేసినవారౌ తారని గూడ మా సలహా!

నెల్లూరు జిల్లా రాజకీయ మహాసభ

నెల్లూరుజిల్లా రాజకీయ మహాసభ ఈ సెప్టెంబరునెల 1 తేది ఆదివారం నెల్లూరు పురమున జరుగును ఆనేక వత్సరములు ఉద్యోగ్యుగా వి రాజకీయ కారాగార నిర్బంధములలోనుండి విముక్తిచెంది, నేడు బెంగాలు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా నున్న సురేంద్ర మోహన్ ఘోషుగారు అధ్యక్షత వహించనంగీకరించిరి. కాంగ్రెసు సభ్యులుగా వుండువారు మాత్రమే ప్రతినిధులుగాను దర్శకులు జనరాజాగారి కళాశాలయందు ఏర్పాటు బడినవి. భోజనవసతులు ఉచితము.

ప్రతినిధి రుసుము రు 0-8-0 లు

ఈ మహాసభకు శ్రీయుత సి. రాజగోపాలాచార్యులు, ప్రకాశం పంతులు, సాంబమూర్తి, కళా వెంకట్రావు, డాక్టర్ పట్టాభి మున్నగు నాయకులు ఆహ్వానింపబడిరి.

రక్తదానాన్ని హేళనచేయవద్దు!

రక్తదానమనేది ఒక మహోన్నతమైన, మానవతావృక్పథంతో చేసే మహత్తర దానం. అటువంటి రక్తదానాన్ని గూర్చి ప్రజలలో అనవసర భయాందోళనలు కల్పించేసినిమాలు, టివి సీరియళ్ళువారడం బాధాకరం. ఈమధ్య 'రాజీ' అనే సీరియల్‌లో ఆర్థికసమస్యలు తీర్చుకోవడానికి రక్తదానం చేసిన హీరోయిన్ చేతినుంచి, వ్యసనపరుడైన ఆమె భర్త డబ్బు పెరుక్కొని పోతాడు. ఆమె ఆస్పత్రి నుంచి బయటకు వచ్చి శరీరం నిలదొక్కుకోలేని నీరసంతో, తీవ్రమైనబాధతో నడిచిపోతున్నట్లు చూపాడు దర్శకుడు. ఇక్కడ దర్శకుడిఉద్దేశ్యం వ్యసనలోలురైన భర్తలు తమ భార్యలనుపెట్టే మానసిక యాతనను ప్రతిబింబింపజేయడంగా వున్నట్లుంది.

కాని దానికి రక్తదానాన్ని ఎంచుకోవడం వల్ల, రక్తం ఇచ్చినవారు ఆ విధమైన శారీరక బాధలకు గురౌతారన్న భయాందోళనలు కల్గేటట్లువుంది ఆ దృశ్యం. ఇది రక్తదాన ఉద్యమాన్ని హేళనచేయడమే! రక్తదానంచేసినవారికి 3 నెలలలో ఆ రక్తం తిరిగి ఉత్పత్తి అవుతుంది. దానం చేసిన తర్వాత శారీరకంగా ఏ బాధావుండదు. నీరసం కల్గదు. ఒళ్ళు తూలిపోవడం అసలేవుండదు.

జనవాణి

సినీ, టివి చిత్ర దర్శకులు ఇటువంటి దృశ్యాలద్వారా మానవాళికి తెలియని అపకారం చేయవద్దని మనవి.

నెల్లూరు —పి. వి. సుబ్బారెడ్డి
కన్వీనర్
సొసైటీ ఆఫ్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూజన్

స్టోన్‌హౌస్‌పేట తపాలాఫీసు దుస్థితి

స్టోన్‌హౌస్‌పేట సబ్ పోస్టాఫీసుక్రింద చింతోపు, సౌత్ ఆములూరు, పోట్లపూడి, మహాలక్ష్మిపురం, పెనుబల్లెం, కోడూరు, కొత్తకోడూరు, నెల్లిపుట్టలు త్రీగ వంటి బ్రాంచిఆఫీసులు చాలా వున్నాయి. వీటికి నెల్లూరునుంచి ఉదయం 11.30 గంటలకు బయల్దేరే ఆర్ టి సి బస్‌లో తపాలా పంపుతారు. ఒక్కొక్కరోజు అలస్యరాదు ఒక్కొక్క రోజు చాలా ఆలస్యంగా వస్తుంది. ఆలస్యం జరిగితే ఈ గ్రామాలన్నిటికీ తపాలు రావడంలేదు. సబ్ ఆఫీసు అధికారులు ప్రత్యామ్నాయఏర్పాట్లు ఏవీచేయడంలేదు. ఆగస్టు 10, 11 తేదుల తపాలు 13 తేది ఒకేసారి వచ్చింది. విద్యార్థులు, ఎస్ బి అకౌంట్‌లో డబ్బు డ్రాచేయాలనుకునేవారు ఈ ఆలస్యంవల్ల ఎంతో నష్టపోతున్నారు.

అధికారులు మా బాధ గమనించి, ఉదయం 10.30 బస్‌లో తపాలు పంపే ఏర్పాటుచేయాలని మనవి.

కోడూరు —పల్లూరు శ్యామల

కులాలున్నంతవరకు రిజర్వేషన్లు కొనసాగింపచేయాలి!

కారణ సమాజంలో కులాలున్నంత వరకు, రిజర్వేషన్లు కొనసాగించితీరాలని ... అభివృద్ధి అనే అంశంపై 19 తేదీ నెల్లూరులో జరిగిన సదస్సు తీర్మానించింది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళాసమితి ఇచ్చిన కమిటీ అధ్యక్షతలో నిర్వహించిన ఈ సదస్సుకు

సింహపురి

కలెక్టర్ శ్రీ కె. రాజా అధ్యక్షత వహించారు. జం. ప్ర ... కులాంతరవివాహ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శ్రీ వసం పెంచలయ్య సదస్సు ప్రారంభించారు. మాజీ శా. ప్ర. స. సభ్యులు శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య స్వాగతించి, సదస్సు ఉద్దేశ్యాలు వివరించారు.

అస్పృశ్యత, రిజర్వేషన్లు అనే అంశంపై ఆం. ప్ర. ఎస్. సి. ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె బి రాజు ప్రధాన ప్రసంగం చేశారు. రాజ్యాంగపరంగా నిర్ణీతమైన రిజర్వేషన్ల కాలం వాస్తవంలో అమలుజరగడంలేదని ... ఈ విషయంలో ... మాత్రమేనన్నారు. రిజర్వేషన్లను అర్థవంతంగా అమలుజరపని అధికారులపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రిజర్వేషన్లద్వారా లబ్దిపొందిన ఎన్నికైన హరిజన నాయకులు, రాజకీయ సుడిగుండంలో చిక్కుకొని, తమవర్గం ప్రజలకు సేవచేయడంలేదని ఆరోపించారు. రిజర్వేషన్లద్వారా ఉన్నతికి వచ్చిన నాయకులు ఉద్యోగులు అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషిచేయాలని కోరారు.

'మతం-సంస్కృతి' అనే అంశంపై ఆం. ప్ర. దళిత మహాసభ కార్యదర్శి శ్రీ కత్తి పద్మారావు ఉపన్యసించారు. భారతీయ సంస్కృతికి మూలపురుషులు దళితులేనని, అయితే ఆర్య సంస్కృతి అవి

—తరువాయి 9 వ పేజీలో

నెల్లూరు రీసెర్చ్ స్టేషన్ మూడు కొత్తరకాలకు ప్రాణంపోసింది!

నెల్లూరు వరి పరిశోధనాలయం నుండి ఐదు కొత్త వరివంగడాలు విడుదలకు సిద్ధంగా వున్నాయి. అందులో రెండు మొలగొలుకు రకాలు; ఒకటి ఐ.ఆర్.20 బదులు విడుదల అవుతున్న రకం; ఐ. ఆర్. 20 కి ప్రత్యామ్నాయంగా మరో రెండు రకాలు విడుదలకు త్వరలో రాబోతున్నాయి. మొలగొలుకు రకాలు రెండు ఐ. ఆర్. 20 బదులు విడుదలైన రకం ఒకటి. ఈ నెలా ఖరు మొన్న 14 తేదీ నెల్లూరు వరి పరిశోధనాలయ రజత సమారాయపు ప్రారంభోత్సవ సందర్భంలో కేంద్ర ... శ్రీ రాజాగారిచే విడుదలచేయబడి విత్తనపు మినీ కిట్ సంచులు రైతులకు అందివ్వబడ్డాయి. ఇక్కడ విశేషం ఈ కొత్తరకం వరివంగడాల సంచుల స్వీకారానికి ఫార్మర్స్ ఫోరం అధ్యక్షుడు శ్రీ జక్కా రంగారెడ్డిని పిలిచి ఇవ్వగా, మరో ఇద్దరు సన్నకారు రైతులు తమంతట తాముగా వేదికపైకి వచ్చి ఆ కొత్తరకాలను అడిగి తీసుకోవడం!

మొలగొలుకు రకాలు

ఇదేళ విడుదలైన మొలగొలుకు రకాల్లో ఒకటి, ఎన్ ఎల్.ఆర్. 28600 ఈరకం అధికారికంగా ఇప్పుడు విడుదలచేయబడుతున్నప్పటికి రైతులు ఇప్పటికే ఈరకాన్ని సాగు చేస్తున్నారు. ఇది ఆర్. పి 6-83 ను బిక్కి హెచ్.9తో సంకరపరచి రూపొందించబడిన రకం. కాలపరిమితి 160-170 రోజులు. మెడ

రైతులోకం

విరుపు తెగులుకు తట్టుకొంటుంది, తడిసినా మొలకెత్తదు. 9672 కంటే కాస్త ముతక; కానీ దిగుబడిమాత్రం 15 శాతం అధికం. ఎకరాకు మూడు పుట్లవరకూ పండుతుంది.

9672 ని యిప్పుడే మనకు 'లావు'ల క్రింద లెక్క. ఇంకా 'లావు' అయిన 28600 రకం ధాన్యం అమ్ముకోవడానికి తప్ప చూడడానికి, తినడానికి అంత అనువుగా వుండవేమో!

కొత్తగా విడుదలైన రెండవ మొలగొలుకు రకం యన్.యల్ ఆర్ 28528 ఆర్. పి. 6-82, మసూరి రకాల సంకరంతో తయారైన నాజూకురకమిది. కాలవ్యవధి 170 రోజులు. గింజ మసూరి వలనే నాజూకుగా వుంటుంది. దిగుబడిలోమాత్రం 28600 రకంకంటే తక్కువ. ఎకరాకు మసూరు రెండున్నరపుట్లు పండవచ్చు. రెండున్నరపుట్లు పండడమంటే తక్కువేమీ కాదు; ఇప్పుడు ఏ రకమైనా సరాసరిన అంతకంటే ఎక్కువ పండుతున్నాయా?

ఈ 28528 ను 9674 బదులు సాగు చేయవచ్చు. 74 కు వుండే అగ్గితెగులు బెడద దీనికిలేదు, ఈ రకాన్ని నెల్లూరుతో ఇప్పుడు విడుదల చేశారు. కాని ప్రకాశం, గుంటూరు జిల్లాలలో ఇప్పటికే సాగులో వున్నదట.

ఐ.ఆర్.20 ప్రత్యామ్నాయం

మనజిల్లాలో నెల్లూరు కొనసపాడులం రూపు

—తరువాయి 9 వ పేజీలో

రసాయనిక ఎరువులు, తెగులు మందులు, నీటి ప్రాజెక్టులు, హైబ్రిడ్ వరిరకాలు...

వ్యవసాయానికి మేలుకంటే కీడే చేస్తున్నాయి!

(గతవారం తరువాయి)

అదేకాలంలో మన రసాయనిక ఎరువుల క్రిమి సంహారకాల వాడకాన్ని గమనిస్తే వృద్ధి నాలుగు దశాబ్దాలలో 3 రెట్లవుతూ పెరిగాయి. కాని సాధించిన ప్రయోజనం మాత్రం అంతంతమాత్రమే. 1940 లో అమెరికాలో 7 శాతం ధాన్యం క్రిమి కీటకాదుల వల్ల నాశనమయింది 1980 లో ఆ శాతం 13 కు పెరిగింది. అదేకాలంలో క్రిమిసంహారక మందుల వాడకం పదింతలు పెరిగింది. పదింతలు ఎక్కువగా మందులు వాడినా నష్టం తగ్గకపోగా రెండింతలు పెరిగిందన్నమాట!

రెండేళ్ళ క్రిందట మన రాష్ట్రంలో ప్రత్తి పైరుకు పట్టిన పురుగును నాశనం చేయటానికి అమెరికా నుండి దిగుమతి చేసుకున్న అత్యంత విషపూరితమైన మందులు ఆ పురుగుల మీద నిరర్థకమైన సంగతి మనకు తెలుసు

ప్రపంచ జనాభా మొత్తంమీద తలసరికి 20 కేజీలు రసాయనిక ఎరువులు అరకేజీ వంతున క్రిమిసంహారకాలు ఉత్పత్తి అవుతున్నాయి. మనల్ని సర్వనాశనం చేయటానికి అవి చాలు. కాని క్రిములుమాత్రం వాటిని జీర్ణించుకొని దిన దిన ప్రవర్ధమానమవుతున్నాయి.

భారతదేశంలో రసాయనిక ఎరువుల మీద పెట్టుబడి 1988-89 నాటికి 9800 కోట్ల రూపాయలు. దానిపై వృద్ధి 18 శాతం ప్రకారం 1674 కోట్లు. ఈ పరిశ్రమకు లభించే సబ్సిడి సాలుకు 4000 కోట్లకు పైగావుంది అందుకో వరి గోధుమలవంటు 8000 కోట్లరూపాయలు. 80లక్షలటన్నుల రసాయనిక ఎరువుల ఉత్పత్తికి ప్రత్యక్ష పరంగా ఖర్చుచేస్తున్న ధనం 5874 కోట్ల రూపాయలు ఒక కేజీ ఎరువు రూ.7-10. వ్యవసాయదారుడుచెల్లించేధర రూ.3-09. అంటే సంవత్సరానికి 800 కోట్లు నష్టపోతున్నామన్నమాట. అంతేకాక ప్రతి సం॥ 4000 కోట్ల సబ్సిడీ అందుతోంది. విదేశాలనుండి దిగుమతి చేసుకునే 10లక్షల టన్నుల యూరియా, ఇతర ఫాస్ఫేటు ఎరువుల లెక్కలోకి తీసుకోలేదు. దీన్ని జోడిస్తే ఒక కేజీ ఎరువుధర రూ.18-20 లుగా తేలుతుంది. ఒక కేజీ ఎరువు రూ 6-10 ల వంతున మూడు 3.65 కేజీల ధాన్యానికి సమానమవుతుంది (ప్రొక్యూర్‌మెంట్ ధరలప్రకారం). అదే ఒక కేజీ ఎరువు రూ 18-20 వంతున 8 కేజీల ధాన్యానికి సమానమవుతుంది.

హైబ్రిడ్ వంగడాలు ప్రవేశించక పూర్వం వరిదిగుబడి హెక్టారుకు 862 కేజీలు; గోధుమలు827కే.జీ లు(65-66).

శ్రీ బి. మల్లికార్జున్
బి.ఇ.
అధ్యక్షుడు
ఎన్విరాన్‌మెంటల్ సొసైటీ
నెల్లూరు

85-86లో వరిదిగుబడి 1552 కేజీలు; గోధుమలు 2046 కేజీలు. హైబ్రిడ్ రంగ ప్రవేశం చేసిన తర్వాత వరిలో హెక్టారుకు 690 కేజీలు, గోధుమల్లో 1219 కేజీలు సరాసరిన 960.5 కేజీలు అధిక దిగుబడి సాధించాం.

ఒక కేజీ ఎరువు ధర 8 కేజీల ధాన్యానికి సమానమైనప్పుడు 960.5 కేజీల ధాన్యం 119-120 కేజీల ఎరువుకు సమానమవుతుంది హెక్టారుకు 185 కేజీల నుండి 160 కేజీల వరకు ఇరిగేషన్ సౌకర్యాలున్న ప్రాంతాలలో మనం వాడుతున్నాం

దీన్నిబట్టి రసాయనిక ఎరువులవల్ల మనం సాధించిన అధికదిగుబడి రసాయనిక ఎరువులు కొనడానికే చాలదని స్పష్టమవుతోంది.

కాకుంటే 4000 కోట్లు ప్రతి ఏటా ఎరువుల పరిశ్రమపై సబ్సిడీగా అందజేస్తున్నందువల్ల ఈ నిజం బయటపడటంలేదు.

విచక్షణారహితంగా ఎరువుల వాడకం వల్ల, నేలకోతవల్ల కేవలం రసాయనిక ఎరువులమీద ఆధారపడి వ్యవసాయం సాగించినందువల్ల ఏటా 83 లక్షలటన్నుల పోషక పదార్థాలను భూమిలోనుంచి పోగొట్టుకుంటున్నాం. ఈనాడు మనం ఉత్పత్తిచేసే ఎరువులు అదేపరిమాణంలో వుండటం గమనార్హం

మన అవివేకపు చర్యలవల్ల స్వాభావసిద్ధమయిన పోషకపదార్థాలను పోగొట్టుకొని, దానిస్థానాన్ని భర్తీచేయటానికి వేల కోట్ల రూపాయల సబ్సిడీతోగాని నడవని రసాయన పరిశ్రమమీద ఆధారపడి, అభివృద్ధి మనం సాధించినది శూన్యమని తెలుసుకున్నప్పుడు; మనంసాధిస్తున్న అభివృద్ధి-ఆర్థికాభివృద్ధి అయినా- ఏదిశలో పయనిస్తుందో అవగతమవుతుంది.

ఇరిగేషన్ విషయం చూస్తే భారీ ప్రాజెక్టుల వల్ల మేలుకన్నా కీడే ఎక్కువని బహిర్గతమౌతోంది తలపెట్టిన ఏ ఇరిగేషన్, ఎలక్ట్రికల్ ప్రాజెక్టుకూడ సకాలంలో పూర్తికాకపోవడంతో ఖర్చు బడింతలు దాకా పెరిగింది ఇరిగేషన్ సౌకర్యం విషయంలో అనుకున్నదానికన్నా 3 కోట్ల హెక్టార్లు తక్కువగానే సాధించాం అలోటు పూర్తిచేయడానికి 40 వేల కోట్లు అదనంగా ఖర్చవుతుందని అంచనా.

ఒక హెక్టారు భూమిని సాగులోకి తేవడానికి భారీ ప్రాజెక్టులకయ్యేఖర్చు 40 వేల రూపాయల నుండి 65 వేల రూపాయల వరకూవుంది. పైగా అనుకున్నదానికన్నా అధికంగా రిజర్వాయర్లు మేటవేయడంవల్ల డామ్ జీవితకాలం గణనీయంగా పడిపోతోంది. Water logging వల్ల వేల కొలది హెక్టార్లు వ్యవసాయానికి పనికిరాకుండా పోతున్నాయి

ఐక్యరాజ్యసమితి సహకారంతో భారత ప్రభుత్వం దేశంలోని కొన్ని రిజర్వాయర్లు ఏమేరకు మేటవేశాయో గుణించే కార్యక్రమం చేపట్టింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని నిజాంసాగర్‌లో డిజైన్‌లో రూపొందించిన దానికన్నా 16 రెట్లు ఎక్కువ మేటవేసి వున్నదని తేలింది.

భారీప్రాజెక్టులవల్ల ముంపుకు గురయ్యే ప్రజలసమస్యలు చాల పెద్దవి. కాని నిర్వాసితు లంతవాళ్లో దాన్ని తేలికగా కొట్టి పారవేయడం జరుగుతోంది.

84-85 లో మనదేశంలో ఇరిగేషన్

—తరువాయి 9వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ఫిషరీస్ కాలేజీకి ఈపూరు అనుకూలం!

వ్యవసాయ మంత్రి శ్రీ జనార్ధనరెడ్డి మాటిచ్చేస్తే, వెంటనే పనికూడా ప్రారంభం కావటం విశేషం. 'ఫిషరీస్ కాలేజి' స్థాపనను గుర్చి మొన్న 14 తేది వరి పరిశోధనాలయ భవన సముదాయ ప్రారంభోత్సవ సభలో ప్రకటించారు. స్థలనిర్ణయానికి నిపుణుల సంఘం అప్పుడే — 17, 18 తేదులలోనే వచ్చిపోయింది.

గార్వారలోని మెరైన్ ఫిషరీస్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీ పి. ఎస్. బి. ఆర్. జేమ్స్; టుటికోరిన్‌లోని ఫిషరీస్ కాలేజీ డీన్ డాక్టర్ దేవరాజ్; రాజేంద్రనగర్ వెటర్నరి సైన్స్ కాలేజీ డీన్ డాక్టర్ డి. ఆంజనేయ ప్రసాద్; ఢిల్లీ ఐ. సి. ఏ. ఆర్. ప్రధాన శాస్త్రజ్ఞుడు డాక్టర్ శంకరన్ మాంజీ; కాకినాడ ఫిషరీస్ ప్రొఫెసరు దార్లపు బాబురావు గారలు జిల్లా కలెక్టరు శ్రీ కె. రాజు ప్రభృతులతో కలిసి ఈపూరు, కృష్ణాపట్నం, ముత్తుకూరు, ఈపూరు, కోట్ర మిట్ట, అల్లాసాహెబ్ ఖాద్రిగ, రాముడుపాళెం, పూడి వర్తి సముద్రతీర ప్రాంతాలలో పర్యటించి, కాలేజీకి అనువైన ప్రదేశం మేదో పరిశీలన జరిపి పోయారు.

ఫిషరీస్ కాలేజీ అంటే చేపలే కాకుండా, రొయ్యల పెంపకానికి సంబంధించి కూడా పరిశోధనలు జరుగుతాయి. ఈ పరిశోధనలకు మూడురకాల నీళ్ళు అవసరం. మంచి నీరు, బ్రాకిష్ వాటర్స్, అసలు సముద్రపు నీరు — ఈ మూడురకాల నీరు అందుబాటుగావున్న స్థలం ఈ కాలేజీ స్థాపనకు కావాలి. నిపుణుల సంఘం చూసిన ప్రదేశాలలో ఈ అన్నివసతులు వున్న ప్రదేశం ఈపూరు సమీపంలోని అల్లాసాహెబ్ ఖాద్రిగ అని కమిటీవారు ఒక అభిప్రాయానికి వచ్చినట్లున్నారు. 30 ఎకరాల రైతుల పొలం కొనగలిగితే; దాని కానుకొని మత్స్యశాఖకు చెందిన మరో 30 ఎకరాలభూమి వున్నదట; దానిం ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన భూమి ఏడు వందల ఎకరాలవరకు వుందట అందువల్ల కాలేజీ పరిశోధనకు కావలసిన మూడు రకాల నీరు అక్కడ లభ్యమవుతుంది.

దీనికంటే కృష్ణాపట్నం ఇక్కడంత అనుకూలమైన ప్రదేశమనుకొని, అక్కడ మంచినీళ్ళు లభ్యంకావటం కష్టం. అందువల్ల ఇతర అనుకూలాలు ఎన్నివున్నా, మంచినీరు లేనందువల్ల దాని ప్రసక్తి వదలుకున్నారు.

ఫిషింగ్ కాలేజీ అంటే బడ్జెట్‌లో కనీసం నాలుగుకోట్ల రూపాయలైనా ఖర్చవుతుందట అభివృద్ధి. విస్తరణకు కేంద్ర వ్యవసాయ పరిశోధనా సంస్థ నిధులు సమకూరుస్తుంది స్థాపనాది ప్రారంభఖర్చు లన్నీ మన వ్యవసాయ విశ్వవిద్యాలయము, రాష్ట్రప్రభుత్వము భరించాలి కమిటీవారు నెల్లూరులో పర్యటించిన తర్వాత, హైదరాబాదులో వ్యవసాయ మంత్రినికూడా కలుసుకున్నట్లున్నారు. కమిటీ రిపోర్టు రావాలి, దాన్ని వ్యవసాయ పరిశోధనా సంస్థ' ఒకే' చేయాలి; ఆ పిమ్మట ప్రారంభ వ్యయానికి అవసరమైన నిధులసమస్య పుట్టుకొస్తుంది. రిపోర్టు పని పూర్తి అయి, పథకం సిద్ధమైతే, కాలేజీవచ్చేసినట్లే భావించవచ్చునేమో!

ప్రస్తుతం దక్షిణాదిన ఇటువంటి ఫిషరీస్ కాలేజీలు కొచ్చిన్ (కేంద్ర సంస్థ), టుటికోరిన్, మంగుళూరు, పాండిచ్చేరిలలో వున్నాయి; నెల్లూరులో పెడితే బాగుంటుంది పాండిచ్చేరి ఫిషరీస్ కాలేజీపై పదికోట్ల రూపాయలతో అభివృద్ధిచేశారట.

ఫిషరీస్ డిగ్రీ కోర్సు నాలుగుసంవత్సరాలు; బి. ఎఫ్. ఎస్‌సి. డిగ్రీ. నిమ్మ పరిశోధనాస్థానం, ఫిషరీస్ కాలేజీ, డెంటల్ కోర్సులతో మెడికల్ కాలేజీకి శ్రీకారం — జనార్ధనరెడ్డి ఖాతాలో ఒక్కసారి రాం జమలు పడుతున్నాయి!

తాడిని తన్నే వాడంటే గంగాధరమేనా?

రాజకీయ బ్లాక్‌మెయిల్‌లో పోటీపెడితే ఫస్టుమార్కు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి వస్తుంది; ఆయన్నే బ్లాక్‌మెయిల్ చేయగల్గకమంటే - తాడినితన్నేవాని తలదన్నడమే కదా! ఆ ఘనతను సాధించారు శ్రీ మాదాసు గంగాధరం మొన్న ముఖ్యమంత్రి చూపుగా నెల్లూరు వచ్చినప్పుడు గంగాధరంగారు శ్రీనివాసులురెడ్డిని తిడుతూ ఒక పత్రికా ప్రకటన చేశారు. ఆ ప్రకటన మరొకరు చేసివుంటే శీనయ్య అటు, ఇటు ఏడుతరాలకు సరిపడా అక్షింతలు వేసి వుండేవారు. కాని, గంగాధరం ప్రకటన చదివి దొంగకు తేలుకుట్టినట్టు గమ్మునుండి పోవటమే కాకుండా - గంగాధరయ్య తిట్లే నాకు దీవెనలని కితాబు ఇచ్చారు. తన అనుచరులు, గంగాధరంగారి గుప్పెట్లో జేకుడు. శ్రీనివాసులురెడ్డి ఇంత భయపడతారు!

మాదాసూ - సెబాసు!

పెనుబల్లి అరాజకం

బుచ్చి మండలం పెనుబల్లిలో ఉద్రిక్తతలు సడలించవలేనందుకు కలెక్టర్ గారే పోరసలీసుకొని ఆ గ్రామం వెళ్ళనర్చారు. కాని పరిస్థితిలో మార్పేమీ కన్పడటంలేదు. ఇరువర్గాలూ కత్తులునూరుకుంటున్నాయి; యుద్ధానికి సిద్ధపడుతున్నాయి.

గతవారం మేము ఆ గ్రామంలో సి.పి.ఎం. ఆరాచకాన్ని గురించి వ్రాసిన వార్తనుబలపరిస్తూ, ఒక మార్క్సిస్టు గ్రామ నాయకుడు ఆదుపేరిం సుదీర్ఘ వివరణ పంపారు దాన్ని మరొకసారి చర్చించుకుందాం!

కొత్త ఇన్స్‌పెక్టర్

నెల్లూరు టౌన్ కొత్త సిఐగా శ్రీ రాధాకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. టౌన్ ఇన్స్‌పెక్టర్‌గా కొత్తవాడైనా, శ్రీ రాధ నెల్లూరు టౌన్‌కు పాతవాడే! అధికారపక్షం తీరుచూసుకున్నారు. అవసరమైతే కఠినంగానూ పనిచేయగలడు.

రాష్ట్రపతి అవార్డు పొందిన టౌన్ ఇన్స్‌పెక్టర్ శ్రీ డి.వి.ఎస్. మూర్తి మూడేళ్ళ ఎంక్వైరీ తర్వాత, రాజోత్సవ వేడుకగా పనిచేసి వెంకటగిరికి బదిలీ అయ్యారు

చెన్నారెడ్డి పెంచలు రెడ్డికి చిన్న పదవి

వారెడ్లతో నెయ్యి పల్లి చేతులు

— కొనసాగింపు 6వ పేజీలో

ఏమిటీ అరాజకం (మొదటి పేజీ తరువాయి)

ఆ ఎంతా దోపిడీ జరిగిపోయింది.

బాలాజీనగర్‌లోని ఒక ఇంట్లో పట్ట పగలు ఇద్దరు దొంగలు దూరి, అక్కడున్న స్త్రీ మెడలోని నగలతోపాటు మూడు లక్షలకు, కట్టాగా సైకిళ్ళు... పోయారట. మధ్యాహ్నం 12 గంటల సమయంలో జరిగిన దోపిడీ ఇది!

వి ఆర్ కాలేజి గ్రౌండ్స్ ఎదురుగా ఒక టీచర్ ప్రవేశించడానికి ఇద్దరు వ్యక్తులు వెళ్ళారట. తర్వాత అంగడిలోకి వెళ్ళే, కార్యక్రమం పై నిలబడివుండగా, ఇంకొకా ఎవరో మాట్లాడుతున్నట్లు ఆమె మెడలోని నగలు తెంచుకొనివెళ్లారు. జనం అందరి ముందూ జరిగిన దారుణమిది; ఎవరూ ఏమీ చేయలేక పోయారు.

అమ్మకు ఒక ఫారెస్ట్‌గార్డ్ అనకార్యతో కలిసి ఆర్ టి సి బస్టాండుకు బయల్దేరి వచ్చేదారి మార్గ మధ్యలో దోపిడీకి గురైనారు. ఉదయం 6 గంటల సమయంలో జరిగిన దారుణమిది.

టౌన్‌లో నిత్యం ఎన్ని సైకిళ్ళు దొంగతనం పోతున్నాయో లెక్కలేదు. స్కూటర్లకు భద్రతలేదు. రాత్రిపూట టీకలేగా వున్న రోడ్లలో అరవాళ్ళ నడవడిపోవడానికి లేదు. పొద్దుపోయిన తర్వాత ఒక్కో వన్నా ఆడవాళ్ళు రావడం వీలు లేకుండా పోయింది. మొన్న రాత్రి రామమూర్తినగర్‌లోని ఒక ఇంట్లో గదిలో నిద్రపోతున్న ఒక గృహిణి మెడలోని నుండి తెంచుకెళ్ళి గొలుసు ఎత్తుకెళ్లారు. మెడలోంచి పెకొక్కొని పోయారట.

చెప్పుకుంటూపోతే ఇటువంటి సంఘటనలు కోకొల్లలు. నెల్లూరు పోలీసు కాలం ఎంత సిగ్గుచేటుగా పోయిందంటే - దోపిడీలలో ఒక్కటంటే ఒక్కదానినైనా కనిపెట్టలేకపోయింది; ఒక్క దొంగనూ పట్టుకోలేకపోయింది.

జిల్లాస్థాయిలో చూస్తే దారిదోపిడీలు సాధారణమైపోయాయి. అప్పుడప్పుడు జరిగిన బస్‌దోపిడీ మొన్ననే విన్నాం. జాతీయ రహదారిపైనే దోపిడీలు సమూలంగా రంటే దొంగల బెడద ఇక తగ్గిందిపోయిందని చెప్పాలి. పోలీసులెంత లేనివున్నంతదాని అర్థమైపోతుంది. నేషనల్ హైవేపై ఇటువంటి సంఘటన ఎప్పుడూ జరగలేదు. అయినా పోలీసు అధికార్లలో చలనంలేదు. 'అంతర్రాష్ట్రీయ ముఠా ఒకటి దీనికి పాల్పడిందని, కొన్ని క్లూలు దొరికాయని' ఒక అధికారి చెప్పినట్లు పత్రికలు వ్రాశాయి. ఆకాశవాణి వార్తల ప్రకటన చేయడం జరిగింది. ఆ తారీఖు చెప్పిన అధికారి ఎవరోగాని, కార్యక్రమం తప్పించుకోవడానికి దీనిని సాకుగా పెట్టారు. అంతర్రాష్ట్రీయ ముఠా అంటే జిల్లా పోలీసు చేయాల్సిందేమీ లేదా అర్థ!

ఇంత అసమర్థ పోలీసు యంత్రాంగాన్ని జిల్లాలో ఎప్పుడూ చూడలేదు. ప్రజల ప్రాణాలకు, ధనానికి రక్షణలేని అరాచక పరిస్థితి ఏర్పడివుండటానికి పట్టించుకోకపోవడమే

> ### 10 లక్షల విరాళం
>
> నెల్లూరుజిల్లాలో వెంకటాచలంలోని విశ్వోదయ కాలేజీకి పదిలక్షల రూపాయల విరాళం వాగ్దానం చేశారట శ్రీ సామంతు గోపాలరెడ్డి. దానానికి సంబంధించి కబురేదీతో చేసే తి ఎవరుచేతికి తెలియకుండా ఉంటూరే. అటువంటి విలువైనదానం ఇది.
>
> దేవుడి పెంపకంలో అరితేరిన శ్రీ గోపాలరెడ్డి, ఇప్పుడు దాతృత్వం పెంపకం అంతుచూడాలన్న కృషి తో వున్నారు!

యినా కావించని అధికార్ల నిర్వీర్యత ఎప్పుడూ చూడలేదు. అలరకు ప్రజలకు ధైర్యం చెప్పడానికి ఉత్తుత్తి మాటలు చెప్పే ఓపిక, తీరిక కూడాలేదు అధికార్లకు. క్లబ్‌లు, విందులు, వినోదాలు, విలాసాలలో ఉన్నతాధికారులు మునిగితేలుతుంటే - తమకు పని చెప్పేవాడు, పని చేయించేవాడు లేక కానిస్టేబుళ్ళు కాళ్ళు బార్లాచాపి నిద్రపోతున్నారులు; దొంగ, రౌడీలు మాత్రం తీరిక లేకుండా తమ పనులు చేసుకుపోతున్నారు.

వేలకువేలు ప్రజల ధనం జీతాలుగా తింటున్నామన్న వివేకం, విచక్షణ వుండే పోలీసు అధికారులు ఇంత సోమరిపోతులా, అవినీతిపరులుగా తయారవుతున్నారు; వారిలో ఆ జ్ఞానోదయం కల్గే తరుణం వచ్చింది. రామాయణం కథల్లో చెప్పినట్లు దొంగలతో చాటీపడి తమ వాళ్ళమీద దాడి చేయకుండా దాచే వాళ్ళకు నెలజీతాలిచ్చి, రోజువారీ మామూళ్ళు తిన్నా ఏదైనా వుందేమో వెతుక్కోవడం ఇష్టం!

ప్రజలకోసం ప్రాణాలిచ్చే తెగింపు పోలీసుల్లో లేనిది తెలిసి వచ్చింది. అధికారం కలిగి నిర్లిప్తంగా ఉంటే మనకేమి దురదృష్టం కలగదా? ★

జ్ఞానోదయం
(3వ పేజీ తరువాయి)

పెద్ద టౌను సమస్యలపై పనిచేస్తానని చెప్తున్నారు వివేకానందరెడ్డి. ఆలస్యంగా తీసుకున్నా మంచి నిర్ణయమే! పదవుల కోసం పరుగులు పెట్టకుండా ప్రజలతో కలిసిమెలిసివుంటే - ఆ పదవులే వెతుక్కుంటూ వస్తాయి.

వివేకానందరెడ్డికి పట్టుదల వుంది; పోరాటం చేసే తత్వం వుంది; అనుచరులను కూడేసే నేర్పు వుంది; నిజాయితీ కూడా వుంది; లేనిదల్లా నిదానం, నిలకడతనం. ఇప్పటికైనా స్థిరమైన లక్ష్యంతో, స్పష్టమైన కార్యక్రమంతో టౌన్‌లో మంచి కుపయోగపడే పనులకు తన సమయాన్ని, అనుచరగణాన్ని వినియోగించగల్గితే రాజకీయ భవిష్యత్తు దానంతట అదే రూపుదిద్దుకుంటుంది. సింహపురి సేవాసమితి తాతని తండ్రిని మునిసిపల్ చైర్మన్‌ను చేసింది; వివేకానుకూడా ఆ అదృష్టం పడుతుందేమో చూద్దాం! ×

(5వ పేజీ తరువాయి)

తన రాజకీయ భవిష్యత్తును పాడుచేసుకున్న యువకుడు చెన్నారెడ్డి పెంచలరెడ్డి. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రాపకం పొందగల్గారు. అందుకు గుర్తుగా జాతీయ పెంచలరెడ్డికి రాష్ట్రీయ కన్స్ట్రక్షన్ ప్రొటెక్షన్ కౌన్సిల్ పదవి లభించటం జరిగింది. ప్రస్తుతం. గుర్తింపును నోరుకోని దక్కించుకోవాలి; కాని పెంచలరెడ్డి రాజకీయ పునర్జీవనానికి అదే నాంది అవుతుందేమో చూద్దాం!

మరణం

రసూలు రైతాంగ వృత్తపరంగాయితీగా తీర్చిదిద్దిన మాజీ సర్‌పంచ్ శ్రీ పల్లంరెడ్డి హరిశ్చంద్రారెడ్డి (69) 19 తేదీ కాలధర్మం చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. టి. బి. హాస్పిటల్ డాక్టర్ పి. పెంచలరెడ్డి ఆయన కుమారులలో ఒకరు.

హరిశ్చంద్రారెడ్డి కుటుంబానికి మా సానుభూతి.

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	15 . 0 అ.
సర్వేపల్లి ..	4 . 9 అ.
నెల్లూరు చెరువు	18 . 8 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9673	2100.00
.. 9674	2800.00
ఐ ఆర్ 20	1800.00
సువ్నాలు	1700.00
మొలగొలుకు బియ్యం 70 కి	800.00
బంగారు సవర (8 గ్రా)	2600.00
వెండి (10 గ్రా)	70.00

★

ఓం నమో భగవతే కృష్ణ పరబ్రహ్మణేనమః

1) ఇతరులు చెప్పుమాటలకు చెవి నొసంగవద్దు మీ కన్నులపైనను మీ అనుభవముపైనను విశ్వాసముంచుడు మీకు శాంతిని సుఖమును చేకూర్చు బోధనలను విని అట్టి సత్య విషయములనే దృఢముగా నమ్ముడు. నీ అనుభవం నీకు బోధించవలసిన విషయాన్ని ఇతరులెలా బోధించగలరు? -సత్యసాయిబాబా

2) ప్రేమను మించిన ఆధ్యాత్మిక సాధనలేదు. ప్రేమయొక్క పరాకాష్ట సేవ. సేవయొక్క స్పష్ట స్వరూపం త్యాగం, తోటి మానవుని ప్రేమించుట భగవత్ప్రీతియే. పరమాత్మునిపై కలుగు పవిత్ర భక్తికి మాత్రమే "ప్రేమ" అనే పేరు సార్థకము. -సత్యసాయిబాబా

3) స్వార్థమును దూరముచేసి విశాలదృష్టిని అభివృద్ధిచేసే విధానమే సాధన. -సత్యసాయిబాబా

4) స్వయంసాధనవలన సద్గుణాభివృద్ధిగావించుకొని, పరులకు సేవ చేసి తన్నుతాను దిద్దుకోవటమే సేవాదర్శముయొక్క అంతరార్థము. -సత్యసాయిబాబా

5) సేవ అనేది ఒక ఆధ్యాత్మిక సాధన. బుద్ధివికాసముద్దే ప్రయత్నమునకే ఆధ్యాత్మిక సాధన అనిపేరు అనుభవమును తెలిసిన సేవయే అన్ని విధముల సఫలముకాగలదు. -సత్యసాయిబాబా

6) ఒకవ్యక్తి నీకు అర్థం కావాలంటే నీవు ముందుగా అతన్ని ప్రేమించటం నేర్చుకోవాలి. ఈ లోకంలో నిన్ను తీర్చిదిద్దేది స్వానుభవమేనని గుర్తుంచుకో. -స్వామీ రామతీర్థ

7) సార్థకమైనన్ని సత్కార్యాలు చేయాలనే తపలాటం విడిచి, నీకెదురైన పనిని ఫలాపేక్ష లేకుండా చేయటం నేర్చుకో, అవసరమైన పనిని నీవైనీవు కల్పించుకోకు అందువల్ల భగవంతుని విస్మరించే ప్రమాదం ఉన్నది -శ్రీరామకృష్ణ పరమహంస

8) నిన్ను నీవు తెలుసుకో -భగవాన్ రమణమహర్షి

9) జరగ వలసినది జరిగితీరుతుంది, జరుగనిది జరగనే జరుగదు, కొబట్టి మౌనంగా, ప్రశాంతముగా, సంతోషముగా నుండుట శ్రేయస్కరము. -భగవాన్ రమణమహర్షి

10) సేవించు, ప్రేమించు, ధ్యానించు, తరించు -శివానంద

11) రూప, నామరహితమైన ఆత్మను గుర్తించు, అటుపై దుఃఖకారణములుండవు. నీవు ఎల్లప్పుడు దుఃఖరాహిత్యముతో ఆనందముగా నుండగలవు. తురీయావస్థయందు నిలువ గలవు. -శివానంద

12) We Cannot change the events, but we can change our apprach to events, and make difficulties into opportunities.

13) మంచి మాటలు ఎవ్వరు చెప్పినా వినదగును

॥ శ్రీ సాయిరాం ॥

సేకరణ **ఆవుల కొండయ్య**

డాక్టర్ బి. శివరాంప్రసాద్ D.H.M.S.

(రిజిష్టర్ నం. 4978)

(స్థలం: సిటి మెడికల్స్, రాజ్ పి డి, గూడూరు. 80 సంవత్సరముల అనుభవముతో సేవా దృక్పథముతో మందులు పంపిణీ చేయుచున్నాము.)



శ్రద్ధాంజలి

అతి చిన్న వయసులోనే అత్యున్నత శిఖరాల్ని అధిరోహించిన మా ఆశాజ్యోతి

శ్రీరామ పార్థసారథి

(బి. ఓ. పి డీలర్, గంగాధర నెల్లూరు, చిత్తూరు జిల్లా)

7-8-90 తేది మంగళవారంనాడు మమ్ము దుఃఖసాగరమున ముంచి దైవసాన్నిధ్యము చేరినాడు. వారి ఆత్మకు శాంతిని ప్రసాదించమని ప్రార్థిస్తూ. ఉత్తర క్రియలు 29-8-90 తేది బుధవారం నరుకూరు గ్రామములోని మా స్వగృహమున జరుగును.

భార్య :
శారద

తల్లి దండ్రులు
శ్రీరామ చెన్నయ్య-అన్నపూర్ణమ్మ

అత్తమామలు :
మార్తాటి ఎతిరాజులు-పుష్పమ్మ

సోదరుడు-మరదలు :
శ్రీరామ భానుమూర్తి-మేరీప్రకాశమ్మ

అత్త :
జయమ్మ

మరియు చెల్లెళ్ళు, తమ్ముళ్ళు, బావ మరుదులు

కొత్త సినిమా ఛాన్సులకోసం అక్కినేని కెందుకింత ఆరాటం?

[illegible]

నిర్మాత కొడుకుల పోటీ

[illegible]

మద్రాసు సినిమా వార్తలు

"బాలచంద్రుడు" సెప్టెంబర్‌లోగా

మహేశ్‌బాబు కథానాయకుడుగా నటించే [illegible]

రెడ్డిద్వయం "సూర్య"

[illegible]



"బుజ్జిగాడిబాబాయ్"లో సుమిత్ర, నిరోషా, ఓంకార్

మణిరత్నం మెదడులో నుంచి పుట్టిన మెదడు ఎదగని పాప కథ

అంజలి

ఈ చిత్రంలో ఆసక్తి కలిగించే విషయం అంజలి పుట్టుక. ఆకర్షించేది రెండేళ్ళ అంజలి పాత్ర. ఆలోచింపజేసేది అంజలి ప్రవర్తన. ఆ మోహం అనిపించేది అంజలి పాత్ర. నటన అయ్యో పాపం అనిపించేది చిత్రం చివరన అంజలి చావు.

అంజలి చాలా వింతగా పుడుతుంది. వైద్యశాస్త్రానికి అందనివిధంగా పుడుతుంది. డాక్టర్ల అనుభవాలకు అందని చిక్కని [illegible] పుడుతుంది. [illegible]

మెదడు ఎదగకుండా అంజలి పుడుతుంది. మెదడు ఎదగని అంజలి ప్రేక్షకుల మెదడుకు పనికలిగిస్తుంది. [illegible]

[illegible]

చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

[illegible]

—కొరవ 9 పేజీలో

'కన్యాశుల్కం' పట్ల దూరదర్శన్ నిర్లక్ష్యం!

[illegible]

పి. ఎస్. రామచంద్రరావు చిత్రాలు

[illegible]

కృష్ణ, పి. సి. రెడ్డి చిత్రాలు

[illegible]

శివారెడ్డి పద్యాలు

అంతా నిజంచెపితే!

అంతా నిజంచెపితే అధికారమెవ్వరికి
పైకొచ్చెల్యాదాక వదుల్చదేటి
అన్నిదాను, పైన అది యింపెగముగాదు
వేదనమనకరమక, నిజమురేదు!

ఆ నీటాల్లా కొంత అది పాపమున్నాడు
తెలిసి తెలియనోళ్ల తిక్కలోళ్ల
యీదిటాల్లా బొంక యిది పుణ్యమున్నాడు
తెలిసిగలిగి అన్ని తెలిసినోళ్లు!

ప్రాకులాడుకాడు పైపైనలుకాడు
మంత్రిపదవికోరకు, మనలోమాట
సీటిచ్చినారి నీకెవ్వరిస్తారు
ఓటు ఎన్నికల్లా మాటకంట!

రాజకీయముల్లా రాజీయం యీదాదు
పైరాదు నైయ్యపైనకమిదు

సీటివదుదు, పెద్ద సేవమిరోజుల్లో
అంతా నిజము చెపిత అన్నిదాను!

మహిళానంఘసేవ

మంత్రులైయ్యరాక, మనవాడు పైకెళ్ళ
నాక ఫ్రీలకొరకు, పాడుమనలు
చేసినట్టిసేవ, సెప్పెనాధ్యాకాదు,
ముక్తసరిగ మహామూక్యలంటు!

బ్యాటుమెంటు, 835, భరతనాట్యమునేర్పి
మాటుబాటువేసి, బయటాయింటు
తిరుగనేర్పి, కొరవసరవ పచ్చిళ్లారం
పూర్తిచేస్తా, సెంపు పొయ్యిపస్తా!

వెంకయ్యస్వామి

వెంకయ్యస్వాములోన్ని వెళ్ళి నేదర్శించి
కళ్ళజూలి ఎంతోకాలమైంది
ఇంతలోనె, బాపు అంకరించిపోయాదు
సిద్ధిపొందినాడు, చేసేదేంది!

ఏమినోమునోది, ఎంతపుణ్యముజేసె
గొంగమూడి స్వామి నిలయమాయె
తిరిగివస్తా, స్వామి తిమనాక చూసొస్తా
మళ్ళికలుసుకుంటా, వెళ్ళివస్తా!

కొండా రామచంద్రారెడ్డి

రాడు యింకరిగి రామచంద్రారెడ్డి
సీటిశాస్త్రవేత్త నిష్ఠపరుడు,
కవిసినేను దాక్లౌకనిపిస్తె, కాదాపి
పలకరించెదువాడు, ప్రతిదిప్రాప్తం!

రిజర్వేషన్లు

పనిగలుకమేపి, దదువుసామూలారి
సంధ్రలింది, ముద్దిపదవులకయి
ఏదోసాకుజెప్పి, ఈ రిజర్వేషన్లు
పానుజేస్తె, ప్రగతి పతనమవుద్ది!

గ్యాస్ కట్

మీ ప్రెస్టేజ్ ప్రెజర్ కుక్కర్కు డూప్లికేట్ గ్యాస్కట్ కొని మోసపోకండి. టి.వి.యస్. కంపెని ఒరిజనల్ గ్యాస్కట్ కొని మీ కాలాన్ని డబ్బును ఆదా చేసుకోండి! రిపేర్లు మా ప్రత్యేకత.

ఆర్. వి. ఆర్. ఎలక్ట్రికల్స్
18/77, ఆరావీధి
(కాపువీధి టర్నింగ్) నెల్లూరు

పోయినవి

అత్తిపల్లి సుధావతమ్మ భర్త నాగిరెడ్డి 20/267, మనియప్పపిళ్ళె వీధి, మూలాపేట, నెల్లూరు అను నేను 30.8.90 తేదీ సాం, స్టోన్హౌస్పేట లోని, మావ కీలు గారి ఇంటికి రిక్షాలో పోవుచుండగా, నెల్లూరు చిన్నబజారు మూలాపేట, రామిరెడ్డి బంగారు కొట్టు వం. 20/1.4 కార్పొరేషను. యస్ బిఐ యందు 18.7.89 వ తేదీ నాకు యిచ్చిన రూ. 20000/- ఫిక్స్డ్ డిపాజిట్ నోటు పోయినది. మెమోరాండం ఆఫ్ డిపాజిట్టు ఆఫ్ టైటిల్ డీడ్స్ లిగిప కవరు, ప్లాస్టిక్ బుట్టలోనుండి జారిపడిపోయినది. దొరికినవారు పై అడ్రసుకు చేర్చిన తగు బహుమతి ఇవ్వబడును.

-అత్తిపల్లి సుధావతమ్మ

పినాకినీతీరం

(2 వ పేజీ కొరవ)

గలుగుతున్నాడు; మంత్రి అయితే ఆ స్వేచ్ఛా స్వతంత్రాలు వుంచవుగదా! పాదరసంవంటి ఆయన స్వభావాన్నిబట్టి ప్రాయడమేకాని వేరే దురుద్దేశ్యంలేదు. తమ శాసనసభ్యుని విమర్శించడం ఆ నియోజకవర్గ ప్రజలను అవమానించడమేనని ముగ్గురు కాంగ్రెసు స.దస్యులలో ఒక ఉత్తరం వచ్చింది. తనను అవమానించడం ఆంధ్రుల్ని అవమానించడమేనని శ్రీ ఎన్టీ రామారావుగారు కూడా అనేవారు. ప్రజలందే తమ గొప్పతనం సొంతం అనుకుంటున్నారు. కాని ప్రజలందరి తమ గెలుపు సొంతని భావించడం పొరపాటు! అసలు యానాదిరెడ్డిగారిని అవమానించదానికే వద్దే కర్మ ఎందుకు కలగాలి!

బెజవాడ రామచంద్రారెడ్డిగారినుండి ఎన్. టి. రామారావుగారిదాకా నేటి శాసనసభాస్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డి గారివరకు ముఖ్యమంత్రులు, మంత్రులు రాజకీయనాయకులుపెద్దలకు రుపెద్దరికం దరి సల్పెర, ప్రేమాదరాలకు తాను పాత్రుడయ్యానంటున్నారు; ఆ విషయం మాకు తెలియనిది కాదంటున్నారు యానాదిరెడ్డి. ఈ విషయం మాకేమిటి, ఎవరికితెలియదు! 10 తేది సంచికలోని ఈ నాలుగు మాటలు చదవండి— "యానాదిరెడ్డి వెళ్ళి, విధానాలు సిందరాపు టాయి. ఆయన రాజకీ పరాయకులు; ఎవరు ముఖ్యమంత్రిగా వుంటారో వారినే సనుసరించి పూర్తిదారం అయనకు అలవాటు. ఆ యన కు కావలసింది వ్యక్తులుకాదు అధికారకేంద్రాలు; ఆయన కోరుకునేది పదవులుకాదు. పనులుకావడం; ఆయన విశిష్టియదూకాదు అన్నివర్గాలూ తనవే; అతని ఎవరికీ అక్కర్లేదు, అందరికీ అవసరం..." —ఈ మాటలు యానాదిరెడ్డిగారి స్వభావ వైఖరి వివరాలకు దొరికే సమంజసమైన వివరణకాదా! అయినప్పటికీ ఎరిగినవారెవరూ కాదనలేరు! యానాదిరెడ్డిగారు ఏం దుఃఖపెట్టిన రాజకీయ నాయకులందరూ వాకూతెలుసు — ఒక్క ఎన్. టి. రామారావుగారుతప్ప! యానాదిరెడ్డిగారివల్ల వారికున్న అభిప్రాయమూ తెలుసు అటువంటివ్యక్తిని ఆయన నాకు కొత్తగా తెలియచెప్పడం అవసరంగదా!

యానాదిరెడ్డి తన లేఖలో జనార్ధనరెడ్డి పేరు తేవడం అప్రస్తుతము, అనవసరము, అసంగతముకూడా! జమీన్ రైతు ఎవరి పత్రికా కాదు; ఎవరి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి వుండేదికాదు; ఎవరి అదుపాజ్ఞలకు లొంగేదికాదు. ఈ విషయంలో ఎవరైనా ఏదైనా అనుకుంటే అది వారి ఖర్మ! స్వజనం అనుజనం అనుబంధాలు, అభిమానాలు మార్పు చేయలేనివి, గుణపక్షపాతాన్ని వీడలేని బలహీనతతో జనార్ధనరెడ్డివల్ల మేము, మావల్ల జనార్ధనరెడ్డి అపోహలకు, అపవాదులకు, అఘాంతాలకు గురికావలసివస్తున్నది. మా వ్యాసాలవల్ల జనార్ధనరెడ్డి 'చిక్కుల్లో'పడుతున్నాడనే విషయం మాకు తెలియలేదని 'చింతిస్తున్నా'ను యానాదిరెడ్డి. ఆయనన్నట్లు అది తెలియకపోవడం గాని, యానాదిరెడ్డిపట్ల గతంలో ఆయనవ్యక్తుపర్చినపటలేకనే నిజామాత్రం తెలుసు!

ఇంతకూ నా వ్యాఖ్యలు దురుద్దేశ్యంతో కూడినవికాదు; అయినా యానాదిరెడ్డికి కోపం తెప్పించాయంటే అందులో దురుద్దేశంలే కాకపోయినా మాటలు ఒకటిరెండు వుండివుండాలి! అ౦త కోపంలోకూడా యానాదిరెడ్డిగారు జమీన్రైతుపట్ల అపార గౌరవాదరాలు ప్రదర్శిస్తున్నారు. కొంతా ధ్యాంక్స్!

వెలుగులోకి వచ్చిన 'గంగాధరయ్య'

మాజీ శాసనసభ్యులు, సినయ్య సేనమాజీ సభ్య సైన్యాధ్యక్షులైన శ్రీ మాదాసు గంగాధరం అజ్ఞాతవాసం నుండియిటువచ్చినట్లున్నారు; శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిమీద ఒక ఘాటైన ప్రకటన జారీచేశారు.

తనకు, శ్రీనివాసులురెడ్డికి మధ్య ఇంకా సన్నిహిత సంబంధాలున్నట్లు కొందరిలో అపోహలున్నాయట; దానిని తొలగించడానికే ఈ ప్రకటనట. తాను 1969 ఎన్నికలనుండే శ్రీనివాసులురెడ్డితో మాట్లాడటం మానుకున్నానని శ్రీ గంగాధరం అంటారు. కారణమేమంటేపదవివచ్చినా తనకుఆలు సభ్యులే కావాలంటాడట శ్రీనివాసులురెడ్డి.

"మంత్రి శ్రీనివాసులురెడ్డి వచ్చి అవకాశవాదిఃనైక్ మొయిందు," అంటున్నారు. రాజకీయాలలో నిజాయితీకి, విలువలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిన శ్రీ గంగాధరం! శ్రీనివాసులురెడ్డిగార్నిగూర్చి ఇంత లోతుగా, విశదంగా పరిశోధనజరిపి ఒక్కవాక్యంలో ఆయన స్వభావాన్ని రూపొందించిన గంగాధరం డాక్టరేట్ పురస్కారానికి ఎంతైనా అర్హుదు కాదంటారా గంగాధరంగారు రెండు కోర్కెలు కోరుతున్నారు— ఒకటి : రాజీవ్ గాంధీ శ్రీనివాసులురెడ్డిని మంత్రివర్గం నుండి తొలగించాలి. రెండు : వెనుకబడిన తరగతుల వారిమందినిగాని, హరిజనులనుండిగాని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడ్ని వెంటనే నియమించాలి. ఇవి గంగాధరంగారి కోర్కెలు.

మంత్రిని తొలగించవలసింది ముఖ్యమంత్రి చెన్నారెడ్డిగారా, రాజీవ్గాంధీయా, అక్కనుంలో వుండిరానుండటాలు మరచినట్లున్నారు గంగాధరం. పిసిసి అధ్యక్షుడు వెనుకబడిన తరగతులనుండి ఆ యిదే ఎవరు? వారినుండి అయితే ఎవరు? హరిజనులనుండి అయితే ఎవరు? ఆ వ్యక్తి గంగాధరంగారి దృష్టిలో వున్నదేమో! అది వెల్లడిస్తే కొంత సంతోషిస్తాంగదా!

గంగాధరంగారు ఎమిదుణాదిన అనుకూలమైన అదనేదో అందిస్తున్నట్లుంది పూరకరాదు మహాత్ములర్నట్లు ఈ ప్రకటన ద్వారా ఆ కాంగ్రెసుకు ఎవ్వ స్థితిరిచ్చి వెలుగులోకి ఆ ప్రవేశం చేస్తున్నట్లున్నారు గంగాధరం!

జిల్లావార్తలు

(2 వ పేజీ కొరవ)

విరాళంతో ఈ మందిరం నిర్మిస్తున్నారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని శ్రీ అనపల్లి జనార్ధనరెడ్డి శ్రీ గారపాటి వెంకటేశ్వరరావు, శ్రీ జె.ఎం. నాగభూషణం నిర్వహించారు.

గుంపర్లపాడు స్కూలుకు పి ఇ టి అయ్యవారు కావాలి!

గుంపర్లపాడు జి ప్ర హ పైస్కూలు వ్యాయామోపాధ్యాయుణ్ని ఇటీవల బదిలీ చేసి, పోస్టుకూడా రద్దుచేశారు. గ్రీడల పోటీలలో బహుమతులు గెల్చుకొంటున్న ఈ పిల్లలకు ఆటలలో శిక్షణ ఇచ్చే అయ్యవారులేకుండాపోవడం అన్యాయమని స్కూలుకమిటీ బాధపడుతున్నది. డేర్మోగారు..వారికి వెంటనే ఒక వ్యాయామోపాధ్యాయుడ్ని పంపడం బాగుంటుంది.

వాసిలి పంచాయతి ఉత్తమసేవ

ఆత్మకూరుమండలం వాసిలి ఈ విడతకి ఉత్తమ పంచాయితీగా ఎంపికైంది నూతన సూరకాలం పన్నుల వసూలువల్ల ఈ ఎంపిక జరిగినట్లుంతకాని. గ్రామాభివృద్ధికి జరుగుతున్న కార్యక్రమాలేక్యా యేనినా వాసిలి పంచాయతి ఉత్తమంగానే నిలుస్తుంది. గ్రామంలో రోడ్లు, డ్రైనేజి కాలువలు, చెరువుకు గండ్లుపూర్చడం, గ్రామంలోని మూడు హరిజనవాడలకూ రోడ్లువేయడం వంటిపనులంద్వారా సర్పంచ్ శ్రీ చింతల నారాయణ, ఉపసర్పంచ్ శ్రీ గంగా శివయ్య గ్రామాన్ని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతున్నారు. శివయ్య స్వర్గీయ శ్రీ పి కొండయ్య కుమారుడు; తండ్రిపేరు నిలబెడుతున్న ఉపసర్పంచ్కు మా అభినందనలు.

గోగులపల్లె బస్ బాధలు

ఆల్లూరు మండలం గోగులపల్లెకు ఆర్ టి సి అధికారులు అవసరానికి సరిపడా బస్సులు నడపటం లేదని సర్పంచ్ శ్రీ బి. రమణారెడ్డి కలెక్టరుకు మొరపెట్టుకున్నారు

గోగులపల్లె సముద్రతీర గ్రామం. దుట్టుప్రక్కల పల్లపుపాలెంకు కూడా ఇదే దూరం. జనాభా సి రోజూ అల్లూరు స్కూళ్ళు, కాలేజీలకు పోయే పిల్లల సంఖ్య 200 వరకు వుంటుంది. కాని ఉదయం వారికి బస్సులేదు. పూజి బస్సుమీద ఆధారపడాలి. అది గోగులపల్లి వచ్చేసరికి నిండిపోయివుంటున్నది. తిరిగి రావడానికికూడా మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు బస్ లేదు. ఆ సమయంలో స్కూళ్ళు వదిలినా, బస్సులలో పడిగాపులు కాయాల్సిందే! తిరిగి రాత్రి 7 తర్వాత బస్లేదు. ఆ వేళకు బస్ తప్పితే, కాళ్ళకు పనిచెప్పవలసిందే! ప్రైవేటు సర్వీసులున్నప్పుడు గోగులపల్లెకు ఆరు బస్సులుండేవి; ఆర్ టి సి వారు వాటి సంఖ్యను రెండింటికి కుదించారట. ఉదయం, సాయంత్రం, రాత్రి సమయాలలో విద్యార్థులు, వ్యాపారులకు అనుకూలంగా రెండు అదనపు సర్వీసులు నడపాలని సర్పంచ్ కోరుతున్నారు.

ప్రైవేటు బస్సులున్నప్పుడు కలిగిన సౌకర్యం ఆర్ టి సి వచ్చాక కల్గడం లేదు. ఆర్ టి సి గౌరవంగా ఆలోచించి అవసరం తీర్చాలి.. ఆర్ ఎం గారూ! వారి కష్టాలు విని, తీర్చడానికి ప్రయత్నించండి.

కావలి రోటరీ

కావలి రోటరీ క్లబ్కు కొత్త కార్యవర్గం ఎంపికైంది. అధ్యక్షుడుగా డాక్టర్ టి వి సుబ్బారావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ జి వెంకటరామయ్య, కార్యదర్శిగా శ్రీ పి వేణుగోపాల్, కోశాధికారిగా శ్రీ జి సత్యనారాయణ, డైరెక్టర్లుగా శ్రీ జి కృష్ణమూర్తి, డాక్టర్ సి కృష్ణమూర్తి, శ్రీ పి వి ప్రసాదరావు, డాక్టర్ ఎల్ రామసుబ్బారెడ్డి, శ్రీ ఎస్ శ్రీనివాసులు, డాక్టర్ కె. భాస్కరరావు ఎన్నికైనారు.

గూడూరు రోటరీ ఉచిత నేత్రశిబిరం

గూడూరు రోటరీక్లబ్ 1 నుండి 7 తేదీ వరకు ఉచిత నేత్ర శిబిరం నిర్వహించింది. 110 మందికి ఆపరేషన్లుచేశారు. చిల్లకూరుకి శ్రీ ఎల్లసిరి గోపాల్రెడ్డి ఆర్థికసాయం తో భోజనం, వసతి ఏర్పాటుచేశారు.

7 తేదీ ముగింపుసభ. క్లబ్అధ్యక్షుడు శ్రీ వై. విద్యాసాగర్ అధ్యక్షతవహించారు. డి. ఎం. అండ్ హెచ్ ఓ డాక్టర్ పి. వి. కృష్ణారెడ్డి, నెల్లూరు పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హెచ్. ఎస్. గోపాలరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. క్యాంప్ చేర్మన్ డాక్టర్ పి జనార్ధనరెడ్డి నివేదిక చదివారు. శ్రీ ఎమ్ కె దేవకీనారాయణరెడ్డి వందనసమర్పణ చేశారు. ఈ శిబిరానికి కూడా ఆమె కుటుంబానికి క్లబ్ కార్యదర్శి శ్రీ వి శ్రీనివాసులురెడ్డి వందనాలు చెప్పారు.

నెల్లూరు కంటి డాక్టర్లు శ్రీ టి కృష్ణారెడ్డి, శ్రీ పి సైదారావు, గూడూరు డాక్టర్లు శ్రీ ఎస్ వి నరసింహులు, శ్రీ జె. వర్గీస్ ఆపరేషన్లు చేశారు.

★

పంచాంగం

ముహూర్తములు

26 తేదీ ఆదివారం ఉదయం 8.10 గంటలకు కన్యాలగ్నమున వివాహ, ఉపనయనములు.

30 తేదీ గురువారం ఉదయం 8.00 గంటలకు కన్యాలగ్నమున ఉపనయన, వివాహములు.

రాత్రి 8.08 గంటలకు మీనలగ్నమున వివాహము.

భాద్రపదమాసములో గృహారంభ, గృహప్రవేశ లగ్నములులేవు

ఆగష్టు తిథులు

భాద్రపదమాసం..

26 ఆది	పంచమి	రా 6.55	గం వ
26 ఆది	షష్ఠి	రా 8.35	గం వ
27 సోమ	సప్తమి	రా 10.26	గం వ
28 మంగళ	అష్టమి	రా 12.30	గం వ
29 బుధ	నవమి	రా 2.33	గం వ
30 గురు	దశమి	రా 4.37	గం వ
31 శుక్ర	ఏకాదశి	రా 6.00	గం వ

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

చిత్రసమీక్ష

(7 వ పేజీ తరువాయి)

[illegible]

కీడు

(4వ పేజీ తరువాయి)

[illegible]

సింహపురి

(4 వ పేజీ తరువాయి)

[illegible]

పోస్టల్ డైరెక్టర్‌కి వీడ్కోలు సత్కారం

[illegible]

రైల్వే వినియోగదారుల సంఘం కొత్త కార్యవర్గం

[illegible]

వి. ఆర్. లా కాలేజిలో ఫీజులకోసం వత్తిడి

[illegible]

మిగులు భూముల పంపిణీకి ప్రజా సంఘాలు

[illegible]

కాంతిసంఘం కార్యక్రమాలు

[illegible]

పంచాయతీరాజ్ మజ్దూర్ యూనియన్

[illegible]

ట్రాక్టర్ స్పేర్‌పార్ట్స్ అంగడి

[illegible]

కొత్త వంగడాలు

(4 వ పేజీ తరువాయి)

[illegible]

- ప్రకటన -

[illegible]

సిరి రమణయ్య

అనంతపురం డి॥ ము॥ కోర్టులో

O. S No. 596/75

E P No. 207/88

Between :

K. V. Rathnam Setty -Petitioner

and

K Mruthyunjaya Rao -Respondent

[illegible] 18.9.90 [illegible]

- షెడ్యూలు -

[illegible]

S	Nature	S, No	A c.
1	G.D	49-2	1-72
2	do	51-2	0-80
3	do	51-5	3-96

-A. Ramanatha Rao
Advocate for Petitioner

In the court of the 1st Addl Dist Munsif Nellore

E. P. 118/87

O. S. 72/85

Koduru Audepa Reddy -D Hr.

Vs,

2. Yaratapalli Lakshmi and others -J D Rs.

[illegible] W/o Late Sudhakar Reddy [illegible] S/o Late [illegible]

[illegible] 6.9.90 [illegible] 10.30 [illegible]

[illegible] 6.9.1990

[illegible]

ఉత్తరక్రియలు



మనసున్న మంచి మనిషి

మా అభివృద్ధితో పాటు

గ్రామాభివృద్ధికి సైతం శ్రమించిన వ్యక్తి

అజాత శత్రువు, మా ఇంటి ఇలవేల్పు

పల్లంరెడ్డి హరిశ్చంద్రారెడ్డి

19-8-90 తేది ఆదివారం స్వర్గస్తులైనారు

ఉత్తర క్రియలు

29-8-90 తేది బుధవారం - నిలుపు

30-8-90 తేది గురువారం - ఎత్తురేవు

కనుపర్తిపాడులో మా స్వగృహమువందు జరుగును.

పల్లంరెడ్డి యశోదమ్మ-భార్య

కుమారులు - కోడళ్ళు

డాక్టర్ పి. పెంచలరెడ్డి - స్వర్ణలత   శివకుమార్ రెడ్డి - శ్యామల

పద్మనాభరెడ్డి - ప్రభావతి

కుమార్తె-అల్లుడు , మాధవి - బాలగోపాలరెడ్డి, B.Sc.B.E.

మనుమలు - మనుమరాండ్రు.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore